TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 23 మంగళవారం, ఫిబ్రవరి 17, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

## సంజీవని ప్రాజెక్టు, ఆర్టీజీఎస్, అమరావతిపై

# బిల్‌గేట్స్ ప్రశంసలు

**అమరావతి, ఫిబ్రవరి 16:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో కలిసి సచివాలయంలో ఆర్టీజీఎస్ కేంద్రాన్ని గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ సందర్శించారు. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని పరిశీలించారు బిల్ గేట్స్. రియల్ టైమ్ గవర్నెన్సు ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ముఖ్యమంత్రి వివరించారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని ప్రాజెక్టు, రాజధాని అమరావతి ప్రాజెక్టుల గురించి బిల్ గేట్స్ తెలుసుకన్నారు. ఆర్టీజీఎస్‌లోని డిస్ ప్లే వాల్స్‌పై ప్రజెంటేషన్లను పరిశీలించారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలను అనుసంధానించామని సీఎం వివరించారు. డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందన్నారు గేట్స్.అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి, వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్టు గేట్స్‌కు సీఎం తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాలసీల అమలుపై ప్రజాభిప్రాయం సేకరిస్తున్న తీరును గేట్స్ పరిశీలించారు. కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ద్వారా జీఎస్డీపీ పెరుగుదలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని బిల్ గేట్స్ ప్రశ్నించారు. బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో ల్యాండ్ రికార్డులు భద్రపరుస్తున్నామని... అలాగే, భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ వంటి విధానాలతో పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు. ట్యాక్స్ కలెక్షన్ ప్రక్రియ అద్భుతంగా ఉందని గేట్స్ కొనియాడారు. జీఎస్టీ విధానంతో దేశంలో పన్నుల వసూళ్లు కూడా గణనీయంగా పెరిగిందని సీఎం చంద్రబాబు తెలిపారు.తమ గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లాలో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు అమలు గురించి బిల్ గేట్స్ అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ ప్రెషర్, డయాబెటీస్ లాంటి పరీక్షల వివరాలను ఎలా నమోదు చేస్తున్నారని తెలుసుకున్నారు. కుప్పంలో అమలు చేసిన



సంజీవని ప్రాజెక్టు చాలా చక్కగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ దట్స్ నైస్ అంటూ బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను అనుసరించి వారి లైఫ్ స్టైల్, ఆహారం తదితర అంశాల్లో సలహాలు ఇస్తున్నామని అధికారులు తెలిపారు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మరింత మెరుగుపరిచేలా చూస్తున్నామని సీఎం తెలుపగా.. గ్రేట్ అంటూ కితాబిచ్చారు బిల్ గేట్స్.బయో డిజైన్ ద్వారా వైద్య సేవలు అందించే విధానాలను గేట్స్ అడిగి తెలుసుకున్నారు. డయాగ్నోస్టిక్ సేవలు తక్కువ వ్యయానికే అందితే పేదలకు వెసులుబాటు ఉంటుందని గేట్స్ తెలిపారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాజధానిలో 30 శాతం గ్రీన్ అండ్ బ్లూ ప్రణాళిక బాగుందంటూ బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు. రాజధాని నిర్మాణ తీరును ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించగా.. 'గ్రేట్ వర్క్' అంటూ బిల్ గేట్స్ కితాబిచ్చారు.

## బీజేపీ ఓట్ల శాతం

# పెరిగింది



**హైదరాబాద్:** తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు తెలిపారు. ఈ ఎన్నికల్లో పార్టీ ఓట్ల శాతం గణనీయంగా పెరిగిందని తెలిపారు. గతంతో పోలిస్తే ఎక్కువ స్థానాల్లో బీజేపీ విజయం సాధించడం పార్టీ బలోపే తానికి సంకేతమని పేర్కొన్నారు. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకు ఇతర పార్టీలు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని రామచందర్ రావు అన్నారు. భైంసాలో బీజేపీ విజయం సాధించకుండా చేయాలని చాలా ప్రయత్నాలు జరిగాయని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 15 మున్సిపాలిటీల్లో బీజేపీ గట్టిపోటీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఇది రాష్ట్రంలో బీజేపీ ప్రభావం పెరుగుతున్న దానికి నిదర్శనమని రామచందర్ రావు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు.

## మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల పరిశీలకులను

# ప్రకటించిన కేటీఆర్



**హైదరాబాద్ :**మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికల ప్రక్రియలో అధికార కాంగ్రెస్ పార్టీ కొనసాగి స్తున్న అరాచకాలు, కుట్రల నేపథ్యంలో బీఆర్ఎస్ అప్రమత్త మైంది. ఎన్నికలు జరగనున్న కీలకమైన హంగ్ మున్సిపాలిటీల కోసం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేకంగా ఎన్నికల ఇంఛార్జిలను నియమి ంచారు. ఈ మేరకు కేటీఆర్ ఆయా మున్సిపాలిటీల స్థానిక నాయకత్వం, నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఇంఛార్జిలతో స్వయంగా మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు.స్థానికంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అక్రమ కిడ్నాప్‌లు, బెదిరింపులు, పోలీసుల దుర్వినియోగం వంటి అంశాలను అడిగి తెలుసుకున్న కేటీఆర్.. పార్టీ స్థానిక నాయకత్వానికి అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ అరాచకాల నేపథ్యంలో స్థానిక నాయకత్వానికి అన్ని విధాలా అండగా నిలబడేందుకు, ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు పార్టీ తరఫున సీనియర్ నాయకులను ప్రత్యేక ఇంఛార్జిలుగా పంపుతున్నట్లు ప్రకటించారు.కేటీఆర్ ఆదేశాల మేరకు పార్టీ సీనియర్ నేతలు వెంటనే తమకు కేటాయించిన మున్సిపాలిటీలకు బయలుదేరి వెళ్లారు. రేపు ఎన్నికలు జరగనున్న 8 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ స్పష్టంగా ఛైర్మన్ పీఠాలను గెలుచుకునే అవకాశం ఉన్నందున, ఈ ఎన్నికలను పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. 8 పట్టణాలకు సీనియర్ నేతలను ఇంఛార్జిలుగా నియమించారు.

## 11 మున్సిపాలిటీల్లో ఛైర్మన్ ఎన్నిక వాయిదా

- దాడులు, ఉద్రిక్తతలు, బలప్రదర్శనలు
- హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల వద్ద ఉద్రిక్తత
- కౌన్సిలర్లను కిడ్నాప్ చేశారని కేసులు
- పలుచోట్ల కార్యకర్తల ఆందోళనలు



**హైదరాబాద్ :**తెలంగాణలోని పురపాలిక సంఘాల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా పలు చోట్ల తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు మధ్య తోపులాట చోటు చేసుకున్నాయి. మరికొన్నిచోట్ల ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఉద్రిక్తతలు, ఇతర కారణాలతో తెలంగాణ వ్యాప్తంగా 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా పడింది. 11 మున్సిపాలిటీల్లో ఛైర్మన్ ఎన్నిక వాయిదా : తెలంగాణ వ్యాప్తంగా పలు కారణాల వల్ల 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా పడింది. తొర్రూర్, ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నాకల్, జనగాంలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎన్నికను అధికారులు వాయిదా వేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలో ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తొర్రూరులో 16 వార్డులు ఉండగా బీఆర్ఎస్?-9, కాంగ్రెస్ -7 గెలుచుకున్నాయి. దీంతో ఎక్స్ అఫీషియో ఓట్లు కీలకంగా మారాయి. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఎక్స్‌అఫీషియో ఓట్లతో బలాబలాలు సమానమయ్యాయి. ఈ నేపథ్యంలో కడియం కావ్య ఓటుపై అభ్యంతరం చేస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు.వరంగల్‌లో ఎక్స్‌అఫీషియో సభ్యురాలిగా కావ్య పేరు ఉందని ఆరోపిస్తూ మున్సిపల్ కమిషనర్‌కు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు ఒకరికొకరు పోటాపోటీగా నినాదాలు చేసుకున్నారు. ఒక దశలో ఇరువర్గాల వాళ్లు దాడి చేసుకునేంత పరిస్థితి వచ్చింది.ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత : ఇబ్రంహీపట్నం మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. మున్సిపల్ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ రేపటికి ఎన్నిక వాయిదా పడటం తో ఆందోళన నెలకొంది. కాంగ్రెస్., బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. మహబూబాబాద్ జిల్లా డోర్న కల్ మున్సిపల్ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. కోరం లేకపోవడంతో ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం రేపటికి వాయిదా పడింది. ప్రమాణస్వీకారానికి 21 మంది సభ్యులు హాజరుకాకపోవడంతో వాయిదా వేశారు

## అభివృద్ధిలో సహకారాన్ని అందించేందుకు

# భారత్ ముందడుగు

- ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో ప్రారంభించిన ప్రధాని మోదీ
- దిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు హాజరైన ప్రధాని మోదీ
- భారత్ మండపం, సుష్మాస్వరాజ్ భవన్, అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహణ
- దిల్లీ: ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు హాజరైన 20 దేశాల అధినేతలు

**న్యూ ఢిల్లీ :**దిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్స్‌పోలో పాల్గొన్న స్టార్టప్‌లతో మోదీ సంభాషించారు. వివిధ స్టాళ్లను సందర్శించిన ప్రధాని, ఎక్స్‌పోలో పాల్గొన్న కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. ఏఐ పర్యావరణ వ్యవస్థలో అంతర్జాతీయ సహకారాన్ని ప్రదర్శించే 600 కి పైగా అధిక సంభావ్య స్టార్టప్‌లు, 13 దేశ పెవిలియన్‌లు ఎక్స్‌పోలో పాల్గన్నాయి. ప్రపంచ సాంకేతిక సంస్థలు, స్టార్టప్‌లు, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అంతర్జాతీయ భాగస్వాములను ఈ ఎక్స్‌పో ఒకచోట చేర్చింది.భారత్ వేగవంతమైన అభివృద్ధికి ఏఐ సమ్మిట్ నిదర్శనమని, ప్రపంచ అభివృద్ధిలో సహకారాన్ని అందించేందుకు భారత్ ముందడుగు వేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. సోమవారం నుంచి శుక్రవారం (ఫిబ్రవరి 20) వరకు ఢిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026 జరగనుంది. ఈ సమ్మిట్ ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సమ్మిట్‌కు హాజరుకావాల్సిందిగా ప్రపంచ నాయకులను, ప్రతినిధులను, పరిశ్రమల నాయకులను స్వాగతించారు 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' (అందరికీ సంక్షేమం, అందరికీ ఆనందం) అనే థీమ్‌తో జరుగుతున్న ఈ సమ్మిట్ గురించి ప్రధాని మాట్లాడుతూ..



ప్రపంచ దేశాల పురోగతి కోసం కృత్రిమ మేధస్సును వినియోగించుకోవడం మన ఉమ్మడి నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఇది ప్రగతిశీల భవిష్యత్తును రూపొందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, పాలన వంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారుఈ సమ్మిట్ వల్ల డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తివంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరుగుతుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. కాగా, శుక్రవారం వరకు ఐదు రోజుల పాటు జరగనున్న ఈ సమ్మిట్‌లో 45 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటున్నారు.

## కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయజెండా

# తటస్థంగా బీఆర్ఎస్



**కరీంనగర్ :**మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపిన కార్పొరేషన్ ఏదైనా ఉందంటే అది కరీంనగర్ మాత్రమే. కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. మేయర్ పీఠాన్ని దక్కించుకునేందుకు అవసరమైన మెజార్టీ మాత్రం అందుకోలేదు. ఈ నేపథ్యంలోనే స్వతంత్రులు, ఇతర పార్టీలకు చెందిన కార్పొరేటర్లను తమ వైపు తిప్పుకునేందుకు బీజేపీ ప్రయత్నాలు చేయగా.. వాటిని చిత్తు చేస్తూ.. కాంగ్రెస్ పార్టీ కూడా రంగంలోకి దిగింది. కేంద్రమంత్రి బండి సంజయ్ నేతృత్వంలో పలువురు ఇండిపెండెంట్లు, ఇతర పార్టీల నేతలు బీజేపీ కండువా కప్పుకోగా.. ఆ తర్వాత మాట మార్చారు.ఇక కరీంనగర్ మేయర్ పీఠం రేసులో తాము కూడా ఉన్నామని కాంగ్రెస్ పార్టీ కూడా ప్రకటించడంతో.. తీవ్ర సంచలనంగా మారింది. మేయర్ ఎన్నిక సమయానికి ఏదైనా జరగొచ్చని స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం, ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, ఇండిపెండెంట్లు కలిసి ఎలాగైనా కరీంనగర్ కార్పొరేషన్‌ను దక్కించుకోవాలని చక్రం తిప్పినా అది ఫలించలేదు. ఈ నేపథ్యంలోనే మేయర్ ఎన్నిక పూర్తయ్యే వరకు ఏం జరుగుతుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే తాజాగా జరిగిన కరీంనగర్ మేయర్ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి విజయం సాధించారు.కరీంనగర్ కార్పొరేషన్‌లోని మొత్తం 66 డివిజన్లకు గాను బీజేపీ 30 డివిజన్లలో గెలిచింది. అయితే మేయర్‌ను ఎన్నుకునే ప్రక్రియకు కొద్దిసేపటి ముందే.. తాము ఈ మేయర్ ఎన్నికకు దూరంగా ఉంటున్నట్లు బీఆర్ఎస్ ప్రకటించడంతో బీజేపీకి మార్గం సుగమం అయింది. బీఆర్ఎస్ పార్టీ తరఫున 9 మంది కార్పొరేటర్లు విజయం సాధించారు.

## హైదరాబాద్‌లో డ్రగ్స్


# ముఠా గుట్టురట్టు

- అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్ అరెస్ట్..




**హైదరాబాద్, ఫిబ్రవరి16 :** హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ అక్రమ రవాణా మరోసారి బయటపడింది. గచ్చిబౌలి ప్రాంతంలో ఈగల్ టీమ్ నిర్వహించిన తనిఖీల్లో కొకైన్ సరఫరా చేస్తున్న ముఠా గుట్టు రట్టైంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు 32 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్‌తో పాటు మొత్తం ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసులో భాగంగా పోలీసులు కొండాపూర్‌లోని వెంకటరమణ రెసిడెన్సీలో సోదాలు నిర్వహించారు. అక్కడ డ్రగ్స్ నిల్వ చేసి, నగరంలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. డ్రగ్స్‌ను గోప్యంగా నిల్వ చేసి, అవసరమైనప్పుడు వినియోగదారులకు అందించే విధంగా ముఠా పనిచేస్తున్నట్లు వెల్లడైంది.ట్రావెల్స్ బస్సుల ద్వారా రవాణా.పోలీసుల విచారణలో ఈ ముఠా డ్రగ్స్‌ను బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల ద్వారా రవాణా చేస్తున్నట్లు బయటపడింది. ఈ విధంగా రవాణా చేయడం ద్వారా పోలీసులు గుర్తించకుండా ఉండాలని ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ట్రావెల్స్ బస్సులను వినియోగించడం ద్వారా అనుమానం రాకుండా డ్రగ్స్‌ను నగరానికి తీసుకొచ్చినట్లు వెల్లడైంది.

## ఏపీ అభివృద్ధికి గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం కీలక మలుపు



**అమరావతి, ఫిబ్రవరి16 :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్ పర్యటన రాష్ట్రానికి ప్రాముఖ్యతను తెచ్చిపెట్టింది. ఈ మేరకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సామాజిక మాధ్యమం ట్విట్టర్(ఎక్స్)లో ట్వీట్ పెట్టారు. అమరావతి పర్యటనలో భాగంగా బిల్‌గేట్స్‌కు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఆత్మీయ స్వాగతం పలకడం ఆనంద ంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి బిల్‌గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం పలకడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పేదరిక నిర్మూలన వంటి రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు విశేషమని పవన్ కల్యాణ్ కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యానికి చూపుతున్న నిబద్ధతను పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర అభివృద్ధిలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించబోతోందని పేర్కొన్నారు. విద్యారంగంలో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం విద్యార్థులకు ఆధునిక విద్యను అందించడంలో సహాయపడుతుందని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ ఆధారిత విద్య, డిజిటల్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధన వంటి విధానాలు విద్యార్థుల నైపుణ్యాలను పెంచడంలో కీలకంగా ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని చెప్పుకొచ్చారు.ఆరోగ్య రంగంలో గేట్స్ ఫౌండేషన్ సహకారం ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడంలో కీలక పాత్ర పోషించబోతోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. గేట్స్ ఫౌండేషన్ అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించడం, టెక్నాలజీ ఆధారిత ఆరోగ్య సేవలను అందించడం వంటి అంశాల్లో భాగస్వామ్యం కీలకమని అన్నారు.

# బీజేపీకే దక్కిన కరీంనగర్ మేయర్ పీఠం





**కరీంనగర్ :** కరీంనగర్ మేయర్ పీఠం ఏ పార్టీకి దక్కనుందనే ఉత్కంఠకు తెర పడింది. కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకుంది. మేయర్‌గా ఆ పార్టీకి చెందిన కొలగాని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో మేయర్ పీఠాన్ని కమలదళం దక్కించుకుంది. డిప్యూటీ మేయర్‌గా అదే పార్టీకి చెందిన సునీల్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ప్రకటించారు. కరీంనగర్ మేయర్ పీఠాన్ని దక్కించుకోవడంలో కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. మేయర్ పదవికి పోటీ పడ్డ కాంగ్రెస్ అభ్యర్థికి 21 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ తటస్థంగా వ్యవహరించింది.

అధికార దుర్వినియోగం చేశారు : కరీంనగర్ గడ్డ మీద ప్రజాస్వామ్యం నిలబడిందని బండి సంజయ్ అన్నారు. మేయర్?గా ఎన్నికైన కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్?గా ఎన్నికైన సునీల్ రావుకు ఆయన అభినందనలు తెలిపారు. ప్రజల సహకారంతో ఇది సాధ్యం అయిందని తెలిపారు. పక్క పార్టీలతో జరిగిన కబడ్డీ కప్?లో బీజేపీ గెలిచిందన్నారు. కాంగ్రెస్ నేతలు అనేక కుట్రలకు పాల్పడ్డారని, అవన్నీ బయటికి చెప్పలేమని పేర్కొన్నారు. కరీంనగర్ బల్దియాపై కాషాయ జెండా ఎగురవేయాలన్న కల నెలవేరిందని గుర్తు చేశారు.కరీంనగర్?లో మూడు పార్టీలు కలిశాయి : ప్రభుత్వం ఏర్పడాలన్న పోవాలన్నా కరీంనగర్ నుంచే, అందుకే బీజేపీని అడ్డుకునేందుకు అనేక కుట్రలు పద్దారని విమర్శించారు. కార్పొరేటర్లు అందరూ వెళ్లి కేంద్ర మంత్రి, సీఎంను కలిసి నిధుల కోసం అడుగుతామని, మేయర్?గా బీజేపీ నేత కాకుండా అనేక ప్రచారాలు చేశారని, వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న, అమ్మవారిని నమ్ముకొన్నామని అన్నారు. ప్రజల మద్దతు ఉన్నప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎందుకు కుట్రలు చేశారో అర్థం కాలేదని, మేజిక్ ఫిగర్ లేకున్నా ఎందుకు కుట్రలు పన్నారో తెలియదని, చీకటి ఒప్పందాలు చేసుకున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఆట ప్రారంభిస్తే ఇప్పుడు తాము ముగించామని, కరీంనగర్?లో మూడు పార్టీలు కలిసి మమల్ని అడ్డుకున్నారని ఆరోపించారు. మీరంతా ఒక్కటే అని రుజువయిందని అన్నారు.

"ఎన్నికల వరకే రాజకీయాలు ఆ తర్వాత రాజకీయాలు పక్కనపెట్టాలి. కరీంనగర్‌ను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే ఎన్నికల బరిలోకి దిగాం. కరీంనగర్ అభివృద్ధికి కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులనూ కలుస్తాం. బీజేపీ మేయర్ ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోయినా వదిలేది లేదు. బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలన్నీ కలిసి సాధించింది ఏంటి?. ఎన్నికల్లో మేం గెలిచినా మేయర్‌గా ఓడించేందుకు మూడు పార్టీలు కలిసి కుట్రలు చేశాయి."- బండి సంజయ్, కేంద్రమంత్రిప్రమాణ స్వీకారం : అంతకు మందు కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రత్యేక అధికారి ఆర్డీవో మహేష్ సభ్యులతో ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్, మానకొండూరు ఎమ్మెల్యే, ఎక్స్ అఫిషియో సభ్యుడు సత్యనారాయణ హాజరైయ్యారు.

కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్?తో బండి సంజయ్

కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్?తో బండి సంజయ్ (జుుఎ దీప్తుతీఫ్)

ఓ రిసార్టులో వేర్వేరుగా క్యాంపులు : 66 స్థానాలున్న కరీంనగర్ కార్పొరేషన్‌లో జీజేపీ అత్యధికంగా 30 స్థానాల్లో గెలిచినప్పటికీ బల నిరూపణ చేసుకొని పీఠాన్ని కైవసం చేసుకుంటుందా? అనే ఉత్కంఠ నెలకొంది. ఎట్టి పరిస్థితుల్లో మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని బండి సంజయ్ రెండ్రోజుల క్రితం ధీమా వ్యక్తం చేసినా ఆదివారం చోటుచేసుకున్న పరిణామాలు ఆసక్తిని రేపాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం, ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) సభ్యులు, స్వతంత్రులు కలిసి ఎలాగైనా కార్పొరేషన్‌ను తమకు అనుకూలంగా మలచుకోవాలనే విధంగా చక్రం తిప్పారని సమాచారం. ఇందులో భాగంగానే హైదరాబాద్ నగర శివారులోని ఓ రిసార్టులో వేర్వేరుగా క్యాంపులు నిర్వహించినట్లు తెలుస్తోంది. మేయర్ పదవి కోసం ఇరువర్గాల (కాంగ్రెస్, బీజేపీ) మధ్య సంఖ్యాపరంగా దోబూచులాట కొనసాగింది. చివరికి మేయర్ పీఠాన్ని బీజేపీనే దక్కించుకుంది.

# రాష్ట్ర స్థాయి జనగణన సమన్వయ కమిటీ సమావేశం




**హైదరాబాద్:** సచివాలయంలో ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి జనగణన సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2027 జనగణనకు రాష్ట్రంలో సమగ్ర ఏర్పాట్లు ప్రారంభించడానికి చర్చలు జరిగాయి. రాష్ట్రంలో జనగణనను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించడం ఈసారి ప్రత్యేకత అని అధికారులు పేర్కొన్నారు. జిల్లాల స్థాయి సన్నద్ధత కోసం త్వరలో కలెక్టర్ల సమావేశాలు నిర్వహించనున్నారు. శాఖల మధ్య సమన్వయం, వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవడం ముఖ్యమని ప్రధాన కార్యదర్శి సూచించారు.అవసరమైన ఉద్యోగుల సంఖ్యపై అంచనా సిద్ధం చేయాలని, డిజిటల్ సర్వేలో స్లమ్ ప్రాంతాలు, దూర ప్రాంతాలు మిస్ కాకుండా పూర్తి కవరేజ్‌ని కల్పించాలని అధికారులు ఆదేశించారు. సిబ్బందికి నాణ్యమైన శిక్షణ ఇవ్వాలని సూచించారు. మొదటి దశలో సుమారు 90,000 ప్రభుత్వ ఉద్యోగులను ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లుగా నియమించనున్నారు. సమావేశంలో పలువురు ప్రధాన కార్యదర్శులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తిరువూరు ముస్లిం సోదరులకు అపురూపమైన సుందర కట్టడం మస్జీద్ ఏ ఆరిఫ్ కమ్యూనిటీ హాల్

**- తిరువూరు చరిత్ర లో అభిదా ఖాతున్ పేరు చారిత్రాత్మకం!**
**- ఆంధ్రా-తెలంగాణా వాసులను సైతం ఆకర్షిస్తున్న - మస్జీద్**
**- తిరువూరు ఏ ఆరిఫ్ కమ్యూనిటీ హాల్!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.17**

ఎన్టీఆర్ జిల్లా తిరువూర పట్టణం లైన్ బజార్ వాసి వైట్ ఖాన్ నాలుగవ కుమార్తె అభిదా ఖాతున్ తన భర్త ఆరిఫ్ అహ్మద్ జ్ఞాపకార్థం గా ముస్లిం సోదరుల కోరిక మేరకు రాజుపేట లో మస్జీద్ ఏ ఆరిఫ్ కమ్యూనిటీ హాల్ ను రిబ్బన్ కట్ చేసి అభిదా ఖాతున్ అంగ రంగ వైభవం గా ప్రారంభించారు.పట్టణ ముస్లిం సోదరులు అధిక సంఖ్య లో ఈ కార్యక్రమం పాల్గొని ఆమె ఇంటి వద్ద నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి రాజుపేట జెండా చెట్టు కూడలి ప్రధాన రహదారి పై గజమాల తో ఆమెను ఘనంగా ఆహ్వానించారు.రాజుపేట లో ముస్లింలు అధిక సంఖ్య లో ఉండటం తో మెయిన్ రోడ్ లో గల మసీద్ లో నమాజ్ చేయటానికి స్థలం సరిపోకపోవటం వలన రాజుపేట ముస్లిం సోదరులు అభిదా ని సంప్రదించి మసీద్ రాజుపేట లో నిర్మించాలని కోరగా ఆమె వెంటనే మసీద్ నూతన కట్టడానికి అంగీకారం తెలిపారు.గతం లో చెట్లు ముళ్ల పొదలు రాళ్లు రప్పలు చెత్త చెదారం తో పేరుకుపోయిన స్థలాన్ని నేడు తిరు వూరు లోనే అత్యంత సుందర కట్టడం గా నిర్మాణం చేపట్టి అద్భు తమైన రీతిలో కమ్యూనిటీ హాల్ ను తీర్చిదిద్ది ఈ రంజాన్ నెలలో ముస్లింలకు బహుమతి గా అందించారు. మస్జీద్ చుట్టూ మినార్లు విశాలమైన హాల్ ఖరీదైన టైల్స్ ముస్లిం సోదరులు నమాజ్ చేసుకోవటానికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా సీలింగ్ సదుపాయం తో పాటు 2.టన్ కెపాసిటీ గల ఖరీదైన ఏసీలు ఆమె ఏర్పాటు చేశారు.తన భర్త ఆరిఫ్ అహ్మద్ జ్ఞాపకార్థం తో పేద బడుగు బలహీన వర్గ ముస్లిం ప్రజలకు ప్రతీ ఏడాది రంజాన్ తోఫా అందించి అలాగే ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం కుటుంబాల లో ఆమె సేవలు అందించి వారి జీవితాలలో వెలుగులు నింపుతూ తన ఔన్నత్యాన్ని చాటుతున్నారు.మస్జీద్





ప్రారంభ దశలో కొన్ని దుష్ట శక్తులు అడ్డుకట్ట వేసి ఆటంకం కలిగించాలని చూసినా అల్లాహ్ ముందు ఉండి ఆమెను నడిపించాడు.ముస్లిం సోదరులకు ఆమె ఇచ్చిన మాట తప్పకుండా తన వ్యక్తి గత నిధులతో అనతి కాలం లోనే నిర్మాణం పూర్తి చేసిన వీర వనిత అభిదా ఖాతున్ అని పట్టణ ముస్లిం సోదరులు కొనియా డారు.మస్జీద్ కట్టడం ద్వారా తమ పిల్లలు అల్లాహ్ మార్గం లో నడుస్తారని తమ కల నేటి తో పూర్తి గా నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ముస్లిం సోదర సోదరీమణులకు మరియు కుల మతాలకు అతీతం గా భారీ అన్నదానం నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు మరియు పలువురు శ్రేయోభిలాషులు అభిదా కు పుష్ప గుచ్చాలు అందించి పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఆమె ఇలాంటి మస్జీద్ కట్టడాలు మరెన్నో నిర్మించాలని అల్లాహ్ వారి కుటుంబం లో శాంతి ని కలుగజేయాలని తన భర్త ఆరిఫ్ అహ్మద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు దువా చేశారు.

# యూరియా మోతాదు పెరిగితే మొక్కజొన్నలో ఎండు తెగులు

ఎండు తెగులు (చారకోల్ రోట్ / స్టాక్ రోట్ ) అనేది పంట దిగుబడిని తీవ్రంగా దెబ్బతీసే శిలీంద్ర సంబంధిత వ్యాధి. ముఖ్యంగా పూత పూసే సమయంలో మరియు గింజ పాలు పోసుకునే దశలో యూరియాను అధిక మోతాదు లో వాడినా, నెలలో తగినంత తేమ లేకపోతే ఈ తెగులు ఎక్కువగా కనిపిస్తుంది.

ముఖ్యమైన లక్షణాలు:

ఆకులు ఎండిపోవడం: మొక్క పైభాగం నుండి ఆకులు ఒక్కసారిగా పసుపు రంగులోకి మారి ఎండిపోతాయి.

కాండం లోపల మార్పు: వ్యాధి సోకిన కాండాన్ని నిలువుగా చీల్చి చూస్తే, లోపల నల్లటి బొగ్గు పొడి లాంటి చుక్కలు కనిపిస్తాయి. అందుకే దీనిని "చార్‌కోల్ రాట్" అంటారు.

కాండం మెత్తబడటం: కాండాన్ని నొక్కితే మెత్తగా అనిపిస్తుంది. మరియు గాలి వస్తే మొక్కలు విరిగి పడిపోతాయి.

గమనించాల్సిన మరికొన్ని ముఖ్య లక్షణాలు:వేర్లు కుళ్లిపోవడం: వేర్లు కూడా నల్లగా మారి కుళ్లిపోతాయి, దీనివల్ల మొక్కకు భూమి నుండి నీరు, పోషకాలు అందవు.

గింజలు చప్పిడిపోవడం: గింజలు పాలు పోసుకునే దశలో ఈ తెగులు వస్తే, కంకిలోని గింజలు గట్టిపడకుండా మెత్తగా ఉండి, గింజ సైజు తగ్గిపోతుంది.

దీని నివారణకు పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు

1. విత్తే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

విత్తన శుద్ధి: కిలో విత్తనానికి కార్బండిజం (2.5 గ్రా.) లేదా థైరామ్ (3 గ్రా.) కలిపి విత్తన శుద్ధి చేయాలి. లేదా జీవనియంత్రణ కారకమైన ట్రైకోడెర్మా విరిడి ని 10 గ్రాములు ఒక కిలో విత్తనానికి పట్టించాలి.

విత్తే సమయం: సరైన సమయంలో విత్తడం వల్ల పంట కీలక దశల్లో అధిక వేడిని తప్పించుకోవచ్చు.

రకాలు: మీ ప్రాంతానికి తగిన, తెగులును తట్టుకునే హైబ్రిడ్ రకాలను ఎంచుకోవడం ఉత్తమం.

2. సాగు పద్ధతులు (వ్యవసాయ యాజమాన్యం)

?పంట మార్పిడి: ఒకే పొలంలో వరుసగా మొక్కజొన్న వేయకుండా, వేరుశనగ లేదా పప్పుధాన్యాల వంటి పంటలతో పంట మార్పిడి చేయాలి.

?సమతుల్య ఎరువులు: నత్రజని ఎరువులు మరీ ఎక్కువగా వాడకూడదు. పొటాష్ ఎరువును తగిన మోతాదులో వాడితే మొక్కకు రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

?తేమ యాజమాన్యం: పూత దశ మరియు గింజ కట్టే దశలో పొలంలో తేమ తగ్గకుండా చూసుకోవాలి. నీటి ఎద్దడి కలిగితే ఈ తెగులు వేగంగా వ్యాపిస్తుంది.

3. నివారణ చర్యలు (మందుల పిచికారీ)

పూత దశలో ఉన్నప్పుడు వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి:

కాపర్ ఆక్సిక్లోరైడ్ (3 గ్రా.) ం స్ట్రెప్టోసైక్లిన్ (0.1 గ్రా.) ఒక లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్లు బాగా తడిచేలా పోయాలి. ఇలా చేయడం వల్ల భూమిలో ఉన్న శిలీంద్రం పక్కన ఉన్న ఆరోగ్యకరమైన మొక్కలకు వ్యాపించకుండా ఉంటుంది. పొలంలో అక్కడక్కడ మాత్రమే ఎండిన మొక్కలు గమనిస్తే వాటి








చుట్టూ ఉన్న 4-5 వరుసల ఆరోగ్యకరమైన మొక్కలకు మాత్రమే మందు వేయండి. ఇది ఖర్చును తగ్గిస్తుంది మరియు తెగులు పక్కకు పాకకుండా ఆపుతుంది.

పొటాష్ ఎరువు వేయడం

పూత దశలో మొక్కకు రోగ నిరోధక శక్తి పెరగడానికి పొటాష్ బాగా ఉపయోగపడుతుంది.

?ఎకరాకు 20-25 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (ఎమ్ ఓ పీ ) ఎరువును వేయండి. ఇది కాండం గట్టిపడటానికి మరియు గింజ పాలు పోసుకోవడానికి సహాయపడుతుంది. ?ఒకవేళ స్ప్రే చెయ్యాలనుకుంటే 0-0-50 (సల్ఫేట్ అఫ్ పోటాష్ ) ని లీటరు నీటికి 10 గ్రాములు కలిపి పిచికారీ చేసుకోవచ్చు.

జాగ్రత్తలుయూరియా ఆపండి: ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నత్రజని (యూరియా) ఎరువును అస్సలు వేయవద్దు. ఇది కాండాన్ని మెత్తబరిచి తెగులు వేగాన్ని పెంచుతుంది.

?వ్యాప్తిని ఆపడం: ఇప్పటికే ఎండిపోయిన మొక్కలను వెంటనే పీకేసి పొలం బయట పారేయండి. అవి పొలంలో ఉంటే గాలి ద్వారా పక్క మొక్కలకు చేరుతాయి.

?వేసవి దుక్కులు: పంట కోసిన తరవాత వేసవిలో పొలాన్ని బాగా లోతుగా దున్నడంవ్ల భూమిలో ఉన్న ఈ శిలీంద్రం సూర్యరశ్మికి నశిస్తుంది.?ట్రైకోడెర్మా విరిడి: విత్తే ముందు ఎకరానికి 2 కిలోల ట్రైకోడెర్మా విరిడిని 100 కిలోల పశువుల ఎరువుతో కలిపి భూమిలో వేయండి. ఇది అన్ని రకాల కుళ్ళు తెగుళ్లను అద్భుతంగా నివారిస్తుంది.

ట్రైకోడెర్మా తో-ఎండు తెగులుకు చెక్

గీసుగొండ వ్యవసాయ శాఖ కార్యాలయంలో బి.సి.ల్యాబ్, వరంగల్ వారి నాణ్యమైన మరియు నమ్మదగిన ట్రైకోడెర్మా విరిడి అందుబాటులో వుంది. ఇది బ్రతికి ఉన్న "మిత్ర శిలీంద్రం" కాబట్టి, దీనిని వాడేటప్పుడు కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి.

1. ?కేవలం ఆకులపై స్ప్రే చేయడం కంటే, మొదళ్లలో తడపడం లేదా నీటితో పాటు పంపడం శ్రేయస్కరం. ఎకరాకు 2 కిలోల పొడిని తీసుకోని దాన్ని ఒక బకెట్ నీటిలో బాగా కలిపి, ఆ ద్రావణాన్ని సాగునీరు పెట్టేటప్పుడు పారే నీటిలో కలిసేలా చేయండి. దీనివల్ల మందు నేరుగా వేర్ల దగ్గరికి వెళ్లి, అక్కడ ఉన్న హానికర శిలీంద్రాలను చంపేస్తుంది.

?2. స్ప్రే చేయాలనుకుంటే 1 లీటరు నీటికి 10 గ్రాముల పొడిని కలిపి మొక్క కాండం మరియు భూమి పైన ఉన్న మొదటి 1-2 అడుగుల భాగం బాగా తడిచేలా ఎండలో కాకుండా, సాయంత్రం వేళల్లో పిచికారీ చేయండి. ఎందుకంటే ట్రైకోడెర్మా ఎండ తీవ్రతకు చనిపోయే అవకాశం ఉంటుంది.

?3. ట్రైకోడెర్మా వాడటానికి 5 రోజుల ముందు, వాడిన 10 రోజుల తర్వాత ఎటువంటి శిలీంద్ర నాశినిలు (కార్బండిజం, మాంకోజెబ్, కాపర్ ఆక్సిక్లోరైడ్ వంటివి)పిచికారీ చేయకూడదు. చేస్తే ట్రైకోడెర్మా చనిపోతుంది.?పొలంలో తేమ ఉన్నప్పుడే ట్రైకోడెర్మా బాగా అభివృద్ధి చెందుతుంది. కాబట్టి తడి ఉన్నప్పుడే వాడాలి. పొడిని నేరుగా ఎండ తగిలే చోట ఉంచకండి, చల్లని చోట ఉంచండి. ట్రైకోడెర్మా పొడిని నేరుగా వాడే కంటే, ఒక రోజంతా బెల్లం నీటిలో నానబెట్టి (సుమారు 200 గ్రాముల బెల్లం ఒక బకెట్ నీటిలో కలిపి అందులో ట్రైకోడెర్మా వేసి) రోజు వాడితే, ఆ శిలీంద్రం సంఖ్య పెరిగి ఇంకా బాగా పనిచేస ్తుంది.కావున, రైతులు అందుబాటులో వున్న ట్రైకోడెర్మా విరిడి వాడి ఎండు తెగులును నివారించుకోవాలని కోరుతున్నాం.

**పి. హరి ప్రసాద్ బాబు**
**మండల వ్యవసాయ అధికారి,**

మన మహతి న్యూస్
మంగళవారం,
ఫిబ్రవరి 17, 2026
manamahatinews.com

# సంగారెడ్డి, సదాశివపేటలో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజారిటీ -- అభివృద్ధి హామీలతో జగ్గారెడ్డి







**సంగారెడ్డి, ఫిబ్రవరి 16,మన మహతి న్యూస్:**
ప్రజలను మీ కుటుంబంలా భావించి పని చేయండి. మీ ఇంటి బాధ్యతలు ఎలా నిర్వర్తిస్తారో, అలాగే మున్సిపాలిటీ ప్రజల అవసరాలను తీర్చాలి" అని టీపీసీసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నూతన కౌన్సిలర్లకు సూచించారు.సంగారెడ్డి మున్సిపాలిటీ నూతన కాంగ్రెస్ కౌన్సిలర్లు జగ్గారెడ్డిని కలిసిన సందర్భంగా రామ్ మందిర్ నివాసంలో సమావేశం నిర్వహించారు. ఇటీవల గంజ్ మైదాన్‌లో 10 వేల మందితో నిర్వహించిన సభను గుర్తుచేసు కుంటూ, "ప్రతి గెలిచిన వార్డుకు రూ.8 కోట్లు మంజూరు చేయిస్తానని ఇచ్చిన హామీని తప్పక నిలబెడతాను" అని ఆయన స్పష్టం చేశారు.సంగారెడ్డిలో మొత్తం 38 వార్డుల్లో 22 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారని, అనంతరం ఇద్దరు స్వతంత్రులు మద్దతు ఇవ్వడంతో బలం 24కి చేరిందని తెలిపారు. "నా మాటను విశ్వసించి సంగారెడ్డి ప్రజలు స్పష్టమైన మెజారిటీ ఇచ్చారు" అంటూ పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.సదాశివపేటలో నిర్వహించిన సభలో 26 వార్డుల్లో గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అక్కడ 16 మంది కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారని చెప్పారు. "అక్కడ కూడా సీఎం తో మాట్లాడి హామీ ఇచ్చిన మేరకు నిధులు తీసుకువస్తాను" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇంచార్జి మంత్రి వివేక్లకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు, ఉచిత గృహ విద్యుత్, సన్నబియ్యం వంటి పథకాల ప్రభావం మున్సిపల్ ఎన్నికల్లో విజయంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు.

ఓడిపోయిన వార్డుల విషయంపై మాట్లాడుతూ, "కాంగ్రెస్ గెలిచిన వార్డుల్లోనే రూ.8 కోట్ల అభివృద్ధి చేస్తానని స్పష్టంగా చెప్పాం. గెలవని వార్డుల అభివృద్ధి నా బాధ్యత కాదని ముందే చెప్పాను" అన్నారు. అయితే ఓడిన కాంగ్రెస్ అభ్యర్థులు కూడా తన దృష్టిలో అనధికార కౌన్సిలర్లేనని, ప్రత్యేక నిధుల కేటాయింపులో వారికి స్వేచ్ఛ ఉంటుందని వెల్లడించారు.ఇళ్ల నిర్మాణాల సమయంలో అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. "మీ పేరు చెప్పి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే మీకే చెడ్డపేరు వస్తుంది. అప్రమత్తంగా ఉండండి" అని కౌన్సిలర్లకు సూచించారు. గతంలో కొందరు చేసిన తప్పిదాల వల్ల పార్టీకి చెడ్డపేరు వచ్చిందని, ఇకపై అలాంటి ఘటనలకు తావివ్వొద్దని అన్నారు.ఉదయం 11 గంటలలోపు మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయాలని, నాలుగు నెలల్లో పేదలకు ఇంటి స్థలాల కేటాయింపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మరో రెండు నెలల్లో సీఎం రేవంత్ రెడ్డిని సంగారెడ్డికి తీసుకువచ్చి, రెండు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు."సంగారెడ్డి, సదాశివపేట ప్రజలు ప్రతీ ఎన్నికల్లో నాకు అండగా నిలిచారు. ఈసారి కూడా క్లియర్ మెజారిటీ ఇచ్చి కాంగ్రెస్‌కు బహుమతిగా అందించారు. ఇక ఈ రెండు మున్సిపాలిటీల అభివృద్ధి బాధ్యత మన అందరిదీ" అంటూ జగ్గారెడ్డి తన ప్రసంగాన్ని ముగించారు.



# కిడ్నీ వ్యాధితో లకావత్తు బాలాజీ మృతి

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ గంపలగూడెం న్యూస్:ఫిబ్రవరి.17**



గంపలగూడెం మండలం ఇనగడప తండా కు చెందిన లకావత్తు బాలాజీ కిడ్నీ వ్యాధితో మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. లకావత్తు బాలాజీ (65) ఉదయం 6.గంటలకు మృతి చెందినట్లు సమాచారంఆయనకు భార్య ఇద్దరు కుమారులు,కుమార్తె. బాలాజీ గత పదేళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కూలి,నాలి చేసుకునే కుటుంబం అయినందున ఆసుపత్రికి సైతం వెళ్లే పరిస్థితులు లేవని, మంచంలోనే జీవనాన్ని గడుపుతూ మందులు వేసుకుంటున్నారని తెలిపారు, వ్యాధి తీవ్రత పెరగడంతో సోమవారం తుది శ్వాస విడిచినట్లు వివరించారు. మండలంలోని అనుములంక, వినగడప తండా,కనుమూరు, గోసవీడు,శివారు రామకృష్ణాపురం గ్రామాల్లో ఫ్లోరైడ్ రహిత మంచి నీరు అందక కిడ్నీ మరణాలు పదుల సంఖ్యలో జరిగినట్లు తండావాసులు వాపోతున్నారు.

# రౌడీ షీటర్-బ్లాక్ మెయిలర్- హనీ ట్రాపర్-కనపర్తి రేణుకాకు-పిడి యాక్ట్-నగర బహిష్కరణ విధించాలి అని

- స్థానికుల ఫిర్యాదు మేరకు విజయవాడ కలెక్టరేట్లో!
- సంతకాలతో కూడిన ఫిర్యాదును అధికారులకు!
- అందించిన జై భీమ్ సేవాదళం(భారత్) అధ్యక్షురాలు-భ్రమరాంబ




**మన మహతి:ప్రతినిధి భ్రమరాంబ విజయవాడ న్యూస్:ఫిబ్రవరి 17**
తిరువూరు నగర పంచాయతీలో గల తంగేళ్ల బీడుకు చెందిన లేడీ రౌడీ షీటర్,కనపర్తి రేణుకాకు పీడి యాక్ట్ మరియు నగర బహిష్కరణ విధించాలని స్థానికులు కొందరు జై భీమ్ సేవాదళం (భారత్)ను ఆశ్రయించిన నేపథ్యంలో సేవాదళం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు స్థానికుల ఫిర్యాదు మరియు సంతకాలతో కూడిన పత్రాన్ని ఈరోజు విజయవాడ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గతంలో ఈ రౌడీ షీటర్ పై ఉన్న నేర చరిత్రను కూడా అధికారులకు అందించడమైనది.

# ఘనంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు నంబూరి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.17**
తిరువూరు పట్నం పట్టణం రాజుపేట జనసేన పార్టీ కార్యాలయం లో పార్టీ శ్రేణులు ఆద్వర్యంలో ఘనముగా జన సైనికుడు నంబూరి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా అభిమానుల నడుమ జన్మదిన కేకును కట్ చేసిన జన సైనికుడు నంబూరి ఈ పుట్టిన రోజు మీకు కుటుంబ సభ్యులకు నిండు నూరేళ్లు,ఆరోగ్య ఆశ్వర్యాలు,సుఖ,సంతోషాలు తో పాటు భవిష్యత్ జనసేన పార్టీలో ఎన్నో ఉన్నత పదవులు పొంది, పేద ప్రజలకు మేలు చేసేలా ఆ దేవుని ఆశీస్సులు ఎల్ల వేళలా మీపై వుండాలని కాంక్షించిన అభిమానులు. ఈ సందర్భంగానంబూరు శ్రీనివాసరావు కి పార్టీ శ్రేణులు ప్రత్యేకంగా జన్మదిన శు భాకాంక్షలు తెలియజే శారు.ఈ సందర్భంగా నంబూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ తనకు వ్యక్తి గతగా,ఫోన్ ద్వారా శు భాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాష లు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ,మండల, పట్టణ,వార్డు జనసేన పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.




# వాంకుడోత్ కృష్ణ నాయక్ ఇంటి ఆవరణలో ఘనంగా సేవాలాల్ 287వ జయంతి వేడుకలు.



**భద్రాచలం,ఫిబ్రవరి 16,** గిరిజన ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలను భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పటల్ రిటైర్డ్ ఆర్ జె డి ప్రిన్సిపల్ వాంకుడోత్ కృష్ణ నాయక్ ఇంటి ఆవరణ నందు భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్ జె డి ప్రిన్సిపల్ వాంకుడోత్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారాలను ఐక్యం చేయడం కోసం ప్రతి తండాను వారి అభివృద్ధి కోసం వారు స్వతహాగా స్వయం కృషితో ఎదగాలని తద్వారా అనే నినాదంతో ఆనాటి కాలంలో ఎంతో కృషి చేశారన్నారు. అదేవిధంగా బ్రిటిష్ కాలం లో కూడా మతమార్పిడిని వ్యతిరేకించిన మహానీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ 18వ శతాబ్దానికి చెందిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, సంఘ సంస్కర్త. ఆయనను బంజారాలు (లంబాడీలు) తమ ఇష్టదైవంగా పూజిస్తారు. ఆయన ఫిబ్రవరి 15, 1739న అనంతపురం జిల్లాలోని గొత్తి సమీపంలోని సేవాగఢ్ (రామచంద్రపురం)లో జన్మించారు. అహింస, శాంతి, మరియు మానవత్వాన్ని ఆయన బోధించారు. ముఖ్యంగా మూఢనమ్మకాలను విడనాడాలని, పర్యావరణాన్ని ప్రేమించాలని మరియు మహిళలను గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు. సేవాలాల్ జయంతినీ రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు బన్సీలాల్, భూక్యా రంగ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ తిప్పన్న సిద్ధులు, మదర్, భాష, జూనియర్ కాలేజ్ లెక్చరర్ మాన్సింగ్, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్, లైబ్రరియన్ గరుడాచలం, రిటైర్డ్ ప్రిన్సిపల్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.


# పదో తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించాలి -- ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచనలు

**స్టడీ అవర్స్ ఉదయం సాయంత్రం తప్పకుండా నిర్వహించాలి**

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**
పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం ఆయన కొత్తగూడెంలోని పీఎంహెచ్, పాల్వంచ ఏజీహెచ్ఎస్, రామవరం పాలిటెక్నిక్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా అధ్యయన వేళలు నిర్వహించాలని, పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యార్థులను ఇళ్లకు పంపకూడదని ఆదేశించారు. చదువు మానేసిన విద్యార్థులను వెంటనే పాఠశాలకు తీసుకురావాలని చెప్పారు. ముఖ్యంగా తెలుగు విషయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వెనుకబడిన వారికి సహాయం చేయాలని సూచించారు.విద్యార్థులు భయాందోళనలు లేకుండా పరీక్షలకు సిద్ధమై మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. వసతి గృహాల్లో ఆహారం మెనూ ప్రకారం సమయానికి అందించాలని, ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని తెలిపారు.రామవరం పాలిటెక్నిక్ విద్యార్థులతో మాట్లాడి, లక్ష్య సాధన కోసం కృషి చేయాలని ప్రోత్సహించారు. చదువుతో పాటు క్రీడలలోనూ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎ టి డి ఓ చంద్రమోహన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం మొట్టమొదటి మేయర్‌కు మొదటి మొక్క అందించిన విశ్వామిత్ర చౌహాన్



**మన మహతి న్యూస్ కొత్తగూడెం**

పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ప్రతిరోజూ మొక్కలు నాటుతున్న చిరంజీవి విశ్వామిత్ర చౌహాన్, కొత్తగూడెం కార్పొరేషన్ మొట్టమొదటి మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన మూడ్ గణేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తైవాన్ మామిడి మొక్కను బహుకరించారు. మేయర్ గణేష్ ఆ మొక్కను తన నివాస ఆవరణలో నాటాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా ప్రపంచ అవార్డు గ్రహీత విశ్వామిత్ర చౌహాన్ మన జిల్లా వాసి కావడం గర్వకారణమని మేయర్ ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## అంగరంగ వైభవంగా కేత హాసిని రెండవ పుట్టినరోజు వేడుకలు








**ఉమ్మడి కడప జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి :-**

ప్రొద్దుటూరు పట్టణం సోమవారం నాడు కేత హాసిని రెండవ జన్మదిన రోజు సందర్భంగా పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేత సత్యరాజు కేత ప్రవల్లిక గారాల కుమార్తె హాసిని ' తన రెండవ పుట్టిన రోజు పురస్కరించుకొని ప్రొద్దుటూరు పట్టణం అమ్మ నాన్న మథర్ తెరిస్సా షబ్బీర్ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి తదుపరి వృద్ధులకి కేక్ పంచి పెట్టినారు తదుపరి వృద్ధులకి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా హాసినికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వృద్ధాశ్రమం మేనేజర్ రామారావు మరియు ట్రేజరర్ తుమ్మల్ మాట్లాడుతూ ప్రతినిత్యం ఉత్సాహంతో ఉషారుగా అందరితో ప్రేమతో కలిసిమెలసి తత్త్వంతో.. అందరితో చక్కటి మానవ సంబంధాలు అభివృద్ధికి పాటుపడాలని అందుకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఇక హాసిని పుట్టిన రోజు వేడుకలను, మిత్రులు, బంధువులు ఘనంగా నిర్వహించారు కేకులు కట్ చేసి అందరికి పంచి పెట్టినారు పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ సెక్రటరీ పసుపులేటి వినోద్ మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే మించిన సేవ లేదని పేర్కొన్నారు సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి మా వంతు సహాయం చేయాలనే లక్ష్యంతో ఈ పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ని స్థాపించడం జరిగింది కేవలం వ్యాపారమే కాకుండా తోటి మనసుల పట్ల కనికరం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాబోయే రోజుల్లో ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆ ట్రస్టు సెక్రటరీ పసుపులేటి వినోద్ మీడియా ద్వారా వెల్లడించారు ఈ కార్యక్రమం లో షేక్ అలీ తుమ్మల్ రామారావు పాల్గొన్నారు

## మక్తల్ మున్సిపల్ చైర్పర్సన్గా మానస, వైస్ చైర్పర్సన్గా శైవిరెడ్డి



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**మక్తల్ మున్సిపల్ ఛైర్పర్సన్ వాకిటి మానస, వైస్ ఛైర్పర్సన్ గా శైవిరెడ్డిని మంత్రి వాకిటి శ్రీహరి పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ప్రకటించారు. మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో మొత్తం 15 వార్డుల్లో 12 వార్డులను కాంగ్రెస్ పార్టీ గెలుచుకొని పూర్తి మెజారిటీ సాధించిన విషయం తెలిసిందే. దీంతో మక్తల్ మున్సిపాలిటీలో ఛైర్పర్సన్, వైస్ ఛైర్పర్సన్ పదవులు కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లాయి.

## రాజకీయాలకతీతంగా ప్రతీ ఒక్కరి సమస్య విని.వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలి

**- పరిశ్రమాభివృద్ధి, పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**

మక్తల్ నియోజకవర్గం. మక్తల్ మున్సిపాలిటీ లో నూతనంగా ఎన్నికైన సభ్యులను మంత్రి సన్మానించారుఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. మక్తల్ పురపాలక ప్రజల ఆశీర్వాదం తో ఎన్నుకోబడ్డ సభ్యులకు శుభాకాంక్షలు ఈ విజయం నిఖార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అంకితంఈ విజయం ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తది నూతనంగా ఎన్నికైన సభ్యులు ప్రజల నమ్మకాన్ని వొమ్ము చేయకుండా పని చేయాలి ఇది ఏ ఒక్కరి విజయం కాదు. ఇది అందరి సమష్టి విజయం గ్రామ పంచా యతీ సర్పంచ్ గా నాకు రాజకీయ భిక్ష పెట్టిన ఈ మక్తల్ లో మీరు కౌన్సిలర్ లు గా ఎన్నికవడం నాకు చాలా



సంతోషంకౌన్సిలర్ లు గా సేవ చేయడం గొప్పగా అవకాశంగ్రామ సర్పంచ్ గా నేను చేసిన ఈ అనుభవమే ఇప్పుడు రాష్ట్ర మంత్రి గా పని చేసేందుకు దోహదపడింది. పేద వాడికి సేవ చేస్తేనే ఆ హోదా కి పరిపూర్ణత వస్తుంది మీరు చేసే సేవనే కాంగ్రెస్ పార్టీ కి, మాకు శ్రీ రామ రక్షఈ సారి ఎన్నికైన అందరు సభ్యులు చిన్న వయస్సు వారే. మీరు మీ వార్డు ల్లో చేసే అభివృద్ధి కలకాలం గుర్తుండి పోవాలి. మనం గెలిచింది ఈ ప్రాంతాన్ని బాగు చేయడం కోసం, కాలనీలను అభివృద్ధి చేసి ప్రజల ఆశీర్వాదం పొందడం కోసం

మక్తల్ ప్రజల మనసు దోచినప్పుడే మనకు నిజమైన విలువఇన్ని సంక్షేమ పథకాలు వచ్చినా మక్తల్ ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందిరాజలీయాలకతీతంగా మీరు పని చేసి,ప్రతీ ఒక్కరి సమస్య శ్రద్ధగా విని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలిప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతీ గడప కు చేరే విధంగా మీరు పని చేయాలి.

## కృష్ణ మండల కేంద్రంలో.అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలి




**మన మహతి న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం. కృష్ణా మండలంలోని గురుజాల్ గ్రామం నుండి ఆలంపల్లి కల్వాల్ వరకు 35 ట్రిప్‌ల ఇసుకకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, అదనంగా ఆలంపల్లి ప్రాంతంలో ఇసుకను డంప్ చేసి అక్కడి నుండి కర్ణాటక కు అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను అడ్డుకోవాలని కోరుతూ సోమవారం. కృష్ణ మండల కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ కి వినతి పత్రం సమర్పించారు. అలాగే రాత్రి సమయంలో నంబర్ ప్లేట్ లేకుండా విచ్చలవిడిగా ఇసుక తరలిస్తున్న లారీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు శివరాజ్ పాటిల్ , అశ్విని మహేష్ సర్పంచ్ హిందూపూర్ శివప్ప, ఆంజనేయులు, భీమ్, అనిల్ కుమార్ ఆలంపల్లి, సంతోష్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు. అక్రమ ఇసుక రవాణాపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వ అధికారులను కోరారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినం ప్రకటించకపోవడంతో బగ్గుమన్న సేవాలాల్ సేన నాయకులు

**- సేవలాల్ విద్యార్థి సేన సేవాలాల్ సేన హన్మకొండ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్.**

**హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి :-**

హనుమకొండలోని అంబేద్కర్ జంక్షన్ లో ఉద్రిక్తత వాతావరణం సేవలల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించకపోవడంతో సేవాలాల్ విద్యార్థి సేన హన్మకొండ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ మరియు సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుండగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు తెలంగాణ రాష్ట్రంలో లంబాడీల జనాభా 30 లక్షల పై చిలుకు ఉన్న లంబాడ వారి యొక్క ఓట్లతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దెనెక్కి మొన్న జరిగిన మున్సిపల్ ఎలక్షన్ లో కూడా గిరిజనుల ఓట్లతో అధిక స్థానంలో గెలుపొందిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లంబాడి తెగకు చెందిన ఆరాధ్య దేవుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15వ తేదీన అధికారికంగా సెలవు దినం ప్రకటించకపోవడంతో బగ్గు మన్న సేవాలాల్ సేన సేవాలాల్ విద్యార్థి సేన నాయకులు సేవాలాల్ సేన నాయకుల డిమాండ్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15వ తేదీన అధికారికంగా సెలవు దినం ప్రకటించాలి అలాగే సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టాపన




చేయాలి సేవాలాల్ మహారాజ్ బోధనలను పాఠ్యాంశాల్లో చేర్చాలని సేవాలాల్ నాయకులు డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సేవాలాల్ సేన సేవాలాల్ విద్యార్థి సేన హన్మకొండ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ మండిపడ్డారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్ సేవాలాల్ విద్యార్థి సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు బానోతు సుమన్ నాయక్ హనుమకొండ ఆర్గనైజింగ్ సెక్రటరీ ధరావత్ అఖిల్ నాయక్ సేవాలాల్ సేన సెక్రటరీ నాయక్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మురావత్ అంజి నాయక్ సేవాలాల్ విద్యార్థి సేన హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు కునుసోతు ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సైట్లతో జాగ్రత్త. జిల్లా.ఎస్పీ



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**స్మార్ట్ ఫోన్లకు వచ్చే ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సైట్, అనవసరపు లింకులు ఓపెన్ చేయరాదని నారాయణపేట ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలను హెచ్చరించారు. పెరిగిన అధునాతన టెక్నాలజీ వాడుతూ సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులను అనుసరించి ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే స్థానిక పోలీసులను లేదా 1930 నంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని చెప్పారు.

## రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో సత్తా చాటాలి.

**- సిబ్బందికి ట్రాక్ సూట్స్, టీ-షర్ట్స్ అందజేత.**

**- క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, విజయంతో తిరిగిరావాలని**

**- క్రీడాకారులకు బెస్ట్ విషెస్ తెలిపిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**




**సంగారెడ్డి, ఫెబ్రవరి 16,మన మహతి న్యూస్:** తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్ పోటీల్లో సంగారెడ్డి జిల్లా పోలీసులు ప్రతిభ కనబరిచి సత్తా చాటాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆకాంక్షించారు. రేపటి నుండి సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో (తేది: 16-21 ఫిబ్రవరి వరకు) జరగనున్న తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ట్రాక్ సూట్స్, టీ-షర్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ పోటీల్లో



ఉత్తమ ప్రతిభ కనబరచాలని, సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ విజయ పతాకం ఎగురవేయాలని అన్నారు. పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించగలరని నిరూపించాలని సూచించారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి శాఖాపరమైన గుర్తింపు మరియు ప్రోత్సాహం అందిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావు, ఆర్.ఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్.ఎస్.ఐ అశోక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

మన మహతి న్యూస్

మంగళవారం, ఫిబ్రవరి 17, 2026

manamahatinews.com

# కేసీఆర్, కేటీఆర్‌లను సీఎం రేవంత్ ఎందుకు కాపాడుతున్నారో అర్థమైంది

**నిజామాబాద్, ఫిబ్రవరి 16:** నిజామాబాద్ నగర మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకోవడంతో స్థానిక ఎంపీ, బీజేపీ సీనియర్ నేత ధర్మపురి అర్వింద్ సోమవారం స్పందించారు. మూడు ఓట్ల తేడాతో మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను కాంగ్రెస్ పార్టీ గెల్చుకుందన్నారు. బీజేపీని ఓడించేందుకు బీఅర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఒకటయ్యాయని మండిపడ్డారు కాళేశ్వరం, ఈ కార్ రేసింగ్ తదితర కేసుల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్‌లను సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారో ఈ రోజు అర్థమైందమన్నారు. ఇందూరులో బీజేపీని ఓడించడానికి అనైతిక పొత్తుకు శ్రీకారం చుట్టారంటూ వారిపై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ నిప్పులు చెరిగారు. బీజేపీ ఓటమిలో కాంగ్రెస్ రంగు పూసుకుని తిరిగే పోలీసుల హస్తం కూడా ఉందని ఈ సందర్భంగా ఆరోపించారు. ఈ ఐదేళ్ల పదవి పూర్తయ్యే లోపు ఈ ఫలితాన్ని రివర్స్ చేసి చూపిస్తామని ఆయన శపథం చేశారు. అయితే ఈ మున్సిపల్



ఎన్నికల్లో నైతిక విజయం తమదేనని ప్రకటించారు. ఈ టర్మ్ అయ్యేలోపు కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకుంటుందని ఎంపీ అర్వింద్ స్పష్టం చేశారు.అసలు ఏం జరిగిందంటే..? ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నిజామా బాద్ నగర పాలక సంస్థలో బీజేపీ 28 సీట్లు కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ 17, ఎంఐఎం 14, బీఆర్ఎస్ పార్టీ 1 గెలుచుకున్నాయి. నగర మేయర్ పీఠం దక్కాలంటే.. మ్యాజిక్ ఫిగర్ 31 రావాల్సి ఉంటుంది. అంటే.. మ్యాజిక్ ఫిగర్‌కు మూడు అడుగుల దూరంలో బీజేపీ నిలిచిపోయింది. అలాంటి వేళ అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఎంఐఎంను తమ దారికి తెచ్చుకున్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఒక అభ్యర్థి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దాంతో నిజామాబాద్ మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడింది. దాంతో నగర మేయర్‌గా ఉమారాణి పేరును ఖరారు చేశారు.

# చైర్మన్ ఎన్నిక వేళ ఇస్నాపూర్‌లో బిగ్ ట్విస్ట్

**సంగారెడ్డి, ఫిబ్రవరి16:** మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం పలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో బిగ్ ట్విస్ట్‌లు జరుగుతున్నాయి. ఈస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ మున్సిపాలిటీలో చైర్మన్ ఎన్నికలో ఓటు హక్కు వినియోగం కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో పాటు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒకే కారులో కలిసి రావడం చర్చనీయాంశంగా మారింది. అలాగే బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన 1వ వార్డు కౌన్సిలర్ మమత.. కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఇక కాంగ్రెస్ పార్టీ నుంచి 8వ వార్డు కౌన్సిలర్‌గా మాధవి నరేందర్ రెడ్డి గెలిచారు. అనంతరం ఆమె బీఆర్ఎస్ గూటికి చేరారు. స్వతంత్రులుగా గెలిచిన ముగ్గురు కౌన్సిలర్లు తాజాగా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన కౌన్సిలర్ ఒకరు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో ఇస్నాపూర్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఓట్లు 14, కాంగ్రెస్ ఓట్లు 12కు చేరాయి.అమరచింత.. అమనగల్..వనపర్తి జిల్లా అమరచింతలో ఉత్కంఠ నెలకొంది. ఈ మున్సిపాలిటీలో బీఆర్ఎస్, బీజేపీ వార్డు కౌన్సిలర్లు ఒక్కటయ్యారు. ఇక అమన్‌గల్‌లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన పత్యానాయక్.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. దాంతో చైర్మన్‌గా పత్యానాయక్‌కు కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది.



ఎంఐఎంకు చెక్ పెట్టేందుకు..బైంసాలో ఎంఐఎ ంకు చెక్ పెట్టేందుకు అన్ని పార్టీలు ఒకే తాటిపైకి వచ్చాయి. చైర్మన్ పదవి కోసం ఎంఐఎం పోటీ పడుతోంది. దాంతో ఎంఐఎ ంకు వ్యతిరేకంగా బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటయ్యాయి.ఎర్రబెల్లి భార్య హల్‌చల్. .మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్ మున్సిపాలిటీ ఎదుట ఉద్రిక్తత పరిస్థితులు నెలకున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయులు పరస్పరం వ్యతిరేకంగా నినాదాలు చేసుకున్నారు. ఎర్రబెల్లి దయాకర్ గో బ్యాక్ అంటూ కాంగ్రెస్ వర్గీయులు నినాదాలు. ప్రతిగా ఎంపీ కడియం కావ్య ఓటు వేయడానికి వీల్లేదంటూ బీఆర్ఎస్ వర్గీయులు నిరసన చేపట్టారు. ఆ క్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ భార్య ఉషా హల్‌చల్ చేశారు. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో స్థానికంగా 144 సెక్షన్‌ను పోలీసులు విధించారు.ఆదిలాబాద్‌లో వింత పరిస్థితి..ఆదిలబాద్ మున్సిపాలిటీ బీజేపీకి దక్కకుండా అధికార కాంగ్రెస్ పార్టీ ఎత్తులు మీద ఎత్తులు వేస్తోంది. దాంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, స్వతంత్ర అభ్యర్థులు ఒక తాటిపైకి వచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా గెలిచిన స్వతంత్ర అభ్యర్థి అనూష పేరును కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసింది. ఎంఐఎంకు వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన వారికి కో- ఆప్షన్ పదవులు ఇవ్వాలంటూ ఈ పార్టీల మధ్య ఒప్పందం కుదిరింది.వింత పరిస్థితి..ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎన్నికల్లో గెలిచిన పలువురు కౌన్సిలర్లు కనిపించడం లేదని వారి వారి కుటుంబసభ్యుల సోమవారం మున్సిపాలిటీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అనంతరం భారీ నిరసన చేపట్టారుఅత్తాకోడళ్ల సవాల్.నారాయణపేట మున్సిపల్ కార్యాలయానికి ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి ఓటు వేసేందుకు వచ్చారు. బీజేపీకి మద్దతుగా ఓటు వేయడానికి ఎంపీ డీకే అరుణ వచ్చారు. అయితే నారాయణపేట మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారు. దాంతో ఈ పీఠం ఏ పార్టీ ఖాతాలో పడుతుందనేది సస్పెన్స్‌గా మారింది.

# జగిత్యాలలో వీడిన చిక్కుముడి కామారెడ్డిలో బిగ్ ట్విస్ట్

**జగిత్యాల, ఫిబ్రవరి 16:** తాజా.. మాజీ ఎమ్మెల్యేల మధ్య అధిపత్య పోరు నెలకొన్న వేళ.. జగిత్యాల మున్సిపాలిటీ పీఠంపై సస్పెన్స్ వీడింది. జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠం ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ వర్గానికే పార్టీ అధిష్ఠానం కేటాయించింది. దాంతో మున్సిపల్ చైర్మన్‌గా ఆయన వర్గానికి చెందిన సమిండ్ల వాణిని ఎంపిక చేశారు. అలాగే వైస్ చైర్మన్ పదవి మాజీమంత్రి జీవన్ రెడ్డి వర్గానికి కేటాయించింది. దీంతో వైస్ చైర్మన్ పదవికి పర్వీన్‌ను ఎన్నుకున్నారు.మరోవైపు జెడ్పీ, మార్కెట్ కమిటీ పదవును జీవన్‌రెడ్డి వర్గానికి కేటాయిస్తామని అధిష్ఠానం హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. అయితే, ఈ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తాము సైతం కష్ట పడ్డామంటూ జీవన్‌రెడ్డితోపాటు ఆయన వర్గం అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లింది. ఈ మేరకు జీవన్ రెడ్డి వర్గానికి వైస్ చైర్మన్ పదవిని కేటాయించారు. దీంతో ఇరువర్గాలు ప్రస్తుతానికి శాంతించినట్లు ఒక చర్చ సాగుతోంది.కామారెడ్డిలో బిగ్ ట్విస్ట్..కామారెడ్డి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల్లో బిగ్ ట్విస్ట్




చోటు చేసుకుంది. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి గెలిచిన ఇప్ప ఉమారాణిని చైర్ పర్సన్ పీఠం వరించింది. ఈ మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఇప్ప ఉమారాణి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చేది లేదంటూ కామారెడ్డిలోని బీఆర్ఎస్ పార్టీ నేతలు తేల్చి చెప్పారు.దాతో తాజాగా పార్టీలో చేరిన ఇప్ప ఉమారాణి పేరును కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించింది. మరోవైపు వైస్ చైర్మన్ స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీ నేతలు కోరారు. హఫీజ్, కాసర్ల గోదావరిలో ఒకరికి ఈ వైస్ చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది.

# రాష్ట్రంలో అరాచక పాలన : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి


**సూర్యాపేట, ఫిబ్రవరి 16 :** రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో విచిత్రమైన పాలన నడుస్తోందని, అడుగడుగునా అరాచకాలు, దాడులు జరుగుతున్నాయన్నారు. బీజేపీ పార్టీ కేసీఆర్ ను చూసి భయపడుతుందని, అందుకే రేవంత్ రెడ్డితో చేతులు కలిపిందని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్‌పై కాళేశ్వరం, ఈ కార్ రేస్ విషయంలో పెట్టిన కేసులన్నీ పనికిమాలిన కేసులేన్నారు. ఇక రాష్ట్రంలో ఎన్నికల సంఘం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నదని, ఎన్నికల సంఘం కాంగ్రెస్‌కు బీ టీమ్‌లా వ్యవహరిస్తోందని ఆరోపించారు.మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికైనా నేడు సైతం చాలా చోట్ల బీఆర్ఎస్ కౌన్సిలర్లపై దాడులు, కిడ్నాప్‌లు జరిగాయన్నారు. కాంగ్రెస్ బీజేపీ తోడు దొంగలు. ఈ రెండు పార్టీలు చేతులు కలిపాయి. ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో




చాలాచోట్ల పొత్తులు పెట్టుకున్నయ్. బీజేపీ, కాంగ్రెస్ కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నయని దుయ్యబట్టారు. కేసీఆర్‌పై కుట్రలు చేస్తున్నా, ఎన్ని దాడులు చేసినా, ఎన్ని కేసులు పెట్టినా తమ కార్యకర్తలు వీరోచితంగా పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే అన్ని రోజులు బీఆర్ఎస్ పార్టీవేనని, రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. అది ఇప్పటికే ప్రజలు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తిరుమలగిరి మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగురవేశాం, సగానికి పైగా పంచాయతీలను గెల్చుకున్నట్లు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ మాట్లాడుతూ.. తుంగతుర్తి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగిరిందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తిరుమలగిరి మున్సిపాలిటీలో రూ.33 కోట్లు అభివృద్ధి నిధులు సాంక్షన్ చేపిస్తే వాటిని అన్నింటినీ ఆపి వేశారన్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే సామేల్ తో నియోజకవర్గంలో దందాలు, దోపిడీలు, దాడులు ఎక్కువ అయినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడు ఎలాంటి దౌర్జన్యాన్ని చూడలేదన్నారు. దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూన్నారన్నారు. అయినా తామెవరికీ భయపడమని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ పోరాటం చేసినోళ్లం, ఈ కాంగ్రెస్ దొంగలకు భయపడే ప్రసక్తే లేదని, వచ్చే ఎన్నికల్లో తుంగతుర్తిలో గెలిచి చూపిస్తామని, తెలంగాణకు కేసీఆర్ మాత్రమే శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు.

# సన్న వడ్లకు బోనస్ బకాయిలు రూ.514.36 కోట్లు విడుదల - మీ ఖాతాలో డబ్బులు పడ్డాయో లేదో చెక్ చేసుకోండి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీపి కబురు అందించింది. గత ఖరీఫ్ సీజన్ సంబంధించి పెండింగ్ వరి సన్న రకాల బోనస్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలో సన్న రకాల వరి పంట సాగు చేసిన అన్నదాతలకు క్వింటాల్ ధరపై 500 రూపాయల బోనస్ కోసం 514.36 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఈ మేరకు ఆర్థిక కేటాయింపులు చేసినట్లు పౌరసరఫరాల శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ కీలకమైన పంపిణీ రాష్ట్రవ్యాప్తంగా 2025-26 ఖరీఫ్ సీజన్?లో సన్న రకాల వరి పంట సాగు చేసిన 2.17 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది.పంటల సాగును ప్రోత్సహించేందుకు : ఈ నిధుల విడుదలతో పాటు పౌరసరఫరాల సంస్థ వరి బోనస్ కోసం ఇప్పటికే 1939.58 కోట్ల రూపాయలు ప్రాసెస్ చేసి



అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. అనూహ్య వాతావరణ మార్పుల నేపథ్యంలో నీటి వనరులు పుష్కలంగా ఉండటం, కీలక వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చే క్రమంలో పంట సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వరి ఒక క్వింటా ధరపై 500 రూపాయలు అదనపు బోనస్ ఇస్తుండటంతో సన్న రకాల సాగు గణనీయంగా పెరుగుతోంది .కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన "ఏ" గ్రేడు ధాన్యం క్వింటాల్ కనీస మద్దతు ధర 2,389 రూపాయలు కంటే బోనస్ 500 రూపాయలు అదనం. ఈ పెండింగ్ బకాయిలు చెల్లించడం వల్ల రైతులకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానం మేరకు రైతుల కృషికి తగిన ప్రతిఫలం ఇవ్వడం ద్వారా ప్రభుత్వం అంకితభావం మరింత బలపడుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

# ఎన్నిక వాయిదా వేయడం దుర్మార్గం : ఎర్రబెల్లి దయాకర్ రావు



**మహబూబాబాద్ జిల్లా:** తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడిన నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికను వాయిదా వేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన విమర్శించారు..ఏబీఎన్‌తో మాట్లాడుతూ.. అన్ని ఏర్పాట్లు పూర్తయ్యి, పరిస్థితులు సజావుగా ఉన్నప్పటికీ ఎన్నికను వాయిదా వేయడం దుర్మార్గమని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రజల తీర్పును గౌరవించకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ వైఖరిపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ను సంప్రదించేందుకు ఫోన్ చేసినా స్పందించలేదని ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. తొర్రూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా నేపథ్యంలో జిల్లా రాజకీయాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# ఈ మున్సిపాలిటీలో దంపతులదే ఆధిపత్యం



**నిర్మల్:** నిర్మల్ మున్సిపాలిటీలో చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ పదవులు భార్యాభర్తలకే దక్కడం విశేషంగా మారింది. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అప్పాల కావ్య ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, వైస్ చైర్మన్‌గా ఆమె భర్త అప్పాల గణేష్ చక్రవర్తి కూడా కాంగ్రెస్ నుంచి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో జరిగిన ఈ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. అభ్యర్థుల ఎంపికలో ఎలాంటి పోటీ లేకుండా ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోవడం గమనార్హం. దీంతో నిర్మల్ మున్సిపాలిటీలో కొత్త నాయకత్వంపై ఆసక్తి నెలకొంది.అశ్వారావుపేట మున్సిపాలిటీలో..ఇదిలా ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. చైర్‌పర్సన్‌గా శశికళ ఎన్నిక కాగా, వైస్ చైర్మన్‌గా ఆమె భర్త రమేష్ ఎన్నికయ్యారు. భార్యాభర్తలే మున్సిపల్ పీఠాలను అధిష్టించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# బీఆర్ఎస్ తటస్థం బీజేపీదే కరీంనగర్ మేయర్ పీఠం

**కరీంనగర్, ఫిబ్రవరి 16:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. బీజేపీ అభ్యర్థి కొలగాని శ్రీనివాస్ మేయర్‌గా, సునీల్‌రావు డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ ఎటువైపు మొగ్గుచూపకుండా తటస్థంగా ఉండటంతో, బీజేపీ అభ్యర్థి 34 ఓట్లతో విజయం సాధించారు. దీంతో మొదటి సారి కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ దక్కించుకుంది.కాగా.. ఇటీవలి మున్సిప ల్ ఎన్నికల ఫలితాల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 66 డివిజన్లు ఉండగా.. బీజేపీ 30 స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ 14 స్థానాలు,



బీఆర్ఎస్ 9 స్థానాలు, స్వతంత్రులు 8 స్థానాలు, ఎంఐఎం 3 సీట్లు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రెండు స్థానాల్లో విజయం సాధించాయి. ఇక్కడ ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ లభించకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. ఈ ఫలితాలతో హంగ్ నెలకొన్నప్పటికీ.. స్వంతంత్రులు, ఇతరుల అభ్యర్థులతో బీజేపీ మేయర్ పదవిని దక్కించుకుంది.

# తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా బీఆర్ఎస్ శ్రేణుల నిరసన..!

**తొర్రూరు :** తొర్రూరులో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదాపడింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. బీఆర్ఎస్ అవసరమైన మెజారిటీ ఉన్నా చైర్మన్ ఎన్నికను ఎందుకు వాయిదా వేశారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. చైర్మన్ ఎన్నిక వాయిదా పడటంతో బీఆర్ఎస్ కౌన్సిలర్‌నలు ప్రత్యేక క్యాంప్‌కు తరలించారు. రేపు తొర్రూరు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరిగే అవకాశం ఉంది.తొర్రూరు మున్సిపాలిటీలో మొత్తం 16 వార్డులకుగానూ బీఆర్ఎస్ పార్టీ 9 వార్డులనూ, కాంగ్రెస్ పార్టీ 7 వార్డులను గెలుచుకుంది. వాస్తవానికి ఎవరికి 9 వార్డులు ఉంటే వారికే చైర్మన్ పదవి దక్కాలి. ఆ ప్రకారం బీఆర్ఎస్ పార్టీదే చైర్మన్ పీఠం. కానీ కాంగ్రెస్ ఎంపీ కడియం కావ్య, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎక్స్ అఫిషియో సభ్యులుగా పేర్లు నమోదు చేసుకోవడంతో కాంగ్రెస్ బలం కూడా 9కి పెరిగింది. దాంతో డ్రా ద్వారా చైర్మన్‌ను, వైస్ చైర్మన్‌ను ఎన్నుకునే పరిస్థితి ఏర్పడింది.అయితే.. కడియం కావ్య గతంలో వరంగల్ కార్పోరేషన్‌లో కూడా ఎక్స్ అఫిషియో మెంబర్ తన పేరును నమోదు చేసుకున్నారు. ఇప్పుడు తొర్రూరులో కూడా ఎక్స్ అఫిషియో మెంబర్‌గా పేరు నమోదు చేసుకోవడంపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. వరంగల్ కార్పొరేషన్‌లో ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా ఉన్న ఆమె ఇప్పటికిప్పుడు తొర్రూరులో ఎక్స్ అఫిషియో మెంబర్‌గా పేరును ఎలా నమోదు చేసుకుంటారని ప్రశ్నిస్తున్నారు.దీనిపై బీఆర్ఎస్ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు తొర్రూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నికను వాయిదా వేశారు. అయితే కడియం కావ్యకు తొర్రూరులో ఓటు హక్కు ఉండదని, అప్పుడు బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉన్నట్టేనని, అలాంటప్పుడు చైర్మన్ ఎన్నికను వాయిదా వేయాల్సిన అవసరం ఏమొచ్చిందని బీఆర్ఎస్ శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్నాయి.




Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com